కంటతడిని రాజకీయము చేస్తున్న కాంగ్రెస్ మంత్రులు




# బలగం TV

BALAGAM

నిజమే బా బలం..ప్రజలే మా బలగం

జనహితమే లక్ష్యంగా కాంగ్రెస్ పాలన




BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ శుక్రవారం, 17 అక్టోబర్,-2025 balagamtv100@gmail.com పేజీలు-4

## బీహార్ ఎన్నికలు.. 44 మంది అభ్యర్థులతో


# జేడీయూ తుది జాబితా రిలీజ్

న్యూఢిల్లీ, అక్టోబర్-16 : బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో రాజకీయ పార్టీలు సమాయ త్తమవు తున్నాయి. ఇం దులో భాగంగానే ఎన్నికల్లో పోటీ చేసే అభ్య ర్థుల జాబితాను ప్రకటిస్తున్నాయి. బీహార్‌లో అధికారంలో ఉన్న నేషనల్ డెమోక్రటిక్ అల యన్స్ ఇప్పటికీ సీట్ల పంపకాల ప్రతిష్టం భనతో సతమతమవుతున్న విషయం తెలిసిందే. ఈ వివాదం వేళ జేడీ యూ దూకు డుగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు సంబం ధిం చిన తొలి జాబితాను (57 మంది అభ్యర్థు లతో) విడు దల చేసిన జేడీయూ.. ఇప్పుడు రెండో జాబి తా (ఫైనల్ లిస్ట్)ను కూడా రిలీజ్ చేసింది. 44 మంది అభ్యర్థులను ప్రకటిం చింది. బీహార్ శాసన సభ ఎన్నికల కోసం ఎన్డీయే పక్షాల మధ్య సీట్ల పంపకం ఖరారైన విషయం తెలిసిందే. మొత్తం నియోజకవర్గాలు 243 కాగా, బీజేపీ, జేడీయూ చెరి 101 స్థానాల్లో పోటీ చేయనున్నాయి. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వా న్ నేతృత్వంలోని ఎల్‌జేపీ (ఆర్) 29 స్థానాల్లో, ఆర్ఎల్ఎం, హెచ్ఏఎం (ఎస్) చెరి ఆరు స్థా నాల్లో పోటీ చేయబోతున్నాయి. బీహార్ ఎన్ని కల ఇన్‌ఛార్జి, కేంద్ర మంత్రి ధర్మే ంద్ర ప్రధా న్ ఈ వివరాలను ఆదివారం ప్రకటి ంచారు. ఇక బీహార్ అసెంబ్లీ ఎన్నికలు రెండు దశల్లో



జరగనున్నాయి. తొలి దశ నవంబర్ 6, రెండో దశ నవంబర్ 11 తేదీల్లో జరగను న్నా యి. అదేనెల 14న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలి తాలు విడుదల చేయనున్నారు. అసెంబ్లీ ఎన్నికల కోసం సీట్లు ఖరారు చేసుకుని రెండు రోజులు కూడా కాకముందే బీహార్‌లోని అధి కార ఎన్డీఏలో ముసలం ప్రారంభమైంది. చిన్న పార్టీలైన ఉపేంద్ర కుశ్వాహా నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం), జితన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్థానీ అ వామీ మోర్చా (హెచ్ఏఎం)లు బాహా టంగానే తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నాయి. ఇక అధికార జేడీయూ పార్టీలో కూడా పలువురు నేతలు తమ నిరసనను తెలుపుతున్నట్లు తెలిసింది. ముఖ్యంగా గత ఎన్నికల్లో ఒక సీటు గెల్చుకున్న చిరాగ్ పాశ్వాన్‌కు చెందిన లోక్ జన్‌శక్తి పార్టీ (రామ్ విలాస్ పాశ్వాన్)కి 29 సీట్లు కేటాయించడం పట్ల మండిప డుతున్నారు. 'ఎన్డీఏలో ఏదీ బాగా లేదు' అని రాజ్యసభ ఎంపీ కుశ్వాహ పేర్కొన్నారు. చిరాగ్ పాశ్వాన్ పార్టీకి 29 సీట్లు కేటాయించ డమేమిటని జేడీయూ నేతలు సీఎం నితీశ్ కుమార్‌పై కారాలు మిరియాలు నూరుతు న్నా రు. దీనిపై ఆగ్రహం తో భాగల్పూర్‌కు చెం దిన జేడీయూ ఎంపీ అజయ్ కుమార్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు నితీశ్‌కు మార్ కు లేఖ రాశారు. ఒక స్థానిక ఎంపీగా టికెట్ కేటాయింపులో తన అభిప్రాయాన్ని పరిగణ నలోకి తీసుకోలేదని పేర్కొన్నారు. అలాగే గోల్‌పూర్ ఎమ్మెల్యే గోపాల్ మండల్ కూడా జేడీ(యూ)కు రాజీనామా చేసినట్టు తెలిపారు.

# మారిన లెక్కలు.. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన వ్యక్తులు



న్యూఢిల్లీ, అక్టోబర్-16 : ప్రస్తుతం ప్రపంచ దేశాల్లో అస్థిరత, అశాంతి నెలకొంది. దాదాపు ప్రతి దేశం.. తమ సరిహద్దు దేశాలతో వైరం పెంచుకుంటోంది. ఉక్రెయిన్- రష్యా దగ్గర్నుంచి ఇజ్రాయెల్- పాలస్తీనా, భారత్- పాకిస్థాన్, చైనా- తైవాన్, చైనా- భారత్, పాకిస్థాన్- అఫ్ఘనిస్తాన్.. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక దేశాల్లో ప్రస్తుతం అస్థిరత, అశాంతి నెలకున్నాయి. ఈ క్రమంలో ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన వ్యక్తులు ఎవరు..? వాళ్లు ఏం చేస్తారు..? అని తెలుసుకోవడానికి అందరూ పరితపిస్తారు. ఇక ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన వ్యక్తులను అధికారం, ప్రభావం, కంట్రోల్ ఈ మూడు శక్తులు ప్రభావితం చేస్తాయి. వాళ్లు ప్రపంచాన్ని మార్చగలరు. ఇక్కడ డబ్బు ప్రాముఖ్యం కాదు.. ఎవరైతే తమ నిర్ణయాలతో ప్రపంచ దేశాల్ని ప్రభావితం చేస్తారో.. కోట్లాది మంది జీవితాలపై ప్రభావం చూపిస్తారో.. సరిహద్దుల్ని మార్చడం చేస్తారో వారే ఇక్కడ శక్తివంతమైన వ్యక్తులుగా చెప్పవచ్చు. ఇందులో రాజకీయ నాయకుల నుంచి టెక్ దిగ్గజాల వరకు అందరూ ఉన్నారు. ఇక ఈ లిస్టులో తొలి స్థానంలో చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ ఉన్నారు. ఆయన చెట్కనీస్ కమ్యూనిస్ట్ పార్టీ జనరల్ సెక్రటరీగా.. పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా అధ్యక్షుడిగా.. ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్మీ లో ఒకటైనా చైనా సైన్యం అధినేతగా జిన్ పింగ్ ఉన్నారు. అతడి పాలసీలు చైనానే కాకుండా ప్రపంచ దేశాల్ని ప్రభావితం చేస్తాయి. ఇక రెండోస్థానంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉన్నారు. అతిపెద్ద ఎకానమీగా అమెరికా ఉంది. అమెరికన్ కరెన్సీ ప్రపంచ దేశాల్ని శాసిస్తోంది. అలాగే పలు కారణాల వల్ల కూడా ట్రంప్ రెండో శక్తివంతమైన నేతగా ఉన్నారు. మూడో స్థానంలో టెస్లా సీఈఓ, స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ ఉన్నారు. స్పేస్ ట్రావెలింగ్ నుంచి ఏఐ వరకు ఆయన సంస్థలు ఉన్నాయి. ప్రపంచంలోనే కుబేరుడిగా మస్క్ ఉన్నారు. 2025 నాటికి ఆయన ఆస్తుల విలువ 330 బిలియన్ డాలర్లుగా ఉంది. బిజినెల్ ప్రపంచంలో మస్క్ ఒక తిరుగులేని వ్యక్తిగా ఉన్నారు. నాలుగో స్థానంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉన్నారు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశానికి ఆయన ప్రధానిగా ఉన్నారు. ఎకానమీ, ఆర్మీ పరంగా ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ ఉంది.

ఈ క్రమంలో ప్రధాని మోదీ ప్రధానిగా ఉండటం గర్వకారణంగా చెప్పవచ్చు. భారత్ నిర్ణయాలు ఆసియా ఖండాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. గ్లోబల్ లీడర్ షిప్ లో ప్రధాని మోదీ కీలక నేతగా ఎదిగారు. ఐదో స్థానంలో ఫెడరల్ రిజర్వ్ ఆఫ్ యూనైటెడ్ స్టేట్స్ సీఈఓ జెరోమ్ పోవెల్ ఉన్నారు.

## సమస్యల ఊబిలో మెడికల్ కాలేజీలు

- ఎఫ్ఏఐఎంఏ అధ్యయనంలో వెల్లడి

# పీకల్లోతు చిక్కుల్లో మంత్రి కొండా సురేఖ..

- శరవేగంగా అనూహ్య పరిణామాలు!



హైదరాబాద్,అక్టోబర్-16 : మంత్రి కొండా సురేఖ ఎపిసోడ్ లో కీలక పరిణామాలు చోటు చేసుకుం టున్నాయి. హన్మకొండ జిల్లా కేంద్రంలో ఉన్న కొండా సురేఖ నివాసం వద్ద, మంత్రులకు ఇవ్వాల్సిన కనీస భద్రతతో పాటు ఔట్ పోస్టును కూడా పోలీసులు తొలగించారు. తాజా పరిణామాలపై కొండా ఫ్యామిలీ భగ్గు మం టుంది. తాజా పరిణామాలపై స్పందించిన కొండా మురళి కొండా సురేఖ వ్యక్తిగత ఓఎస్డి గా పనిచేసిన సుమంత్ వ్యవహారంలో ఏం జరుగు తుందో తెలియదని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి పేర్కొన్నారు. నేడు హన్మకొండలోనిరాంనగర్‌లో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన, ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి అన్నారు. సురేఖ మంత్రి కార్యాలయానికి తను ఒకసారి వెళ్ళానని, అక్కడ ఏం జరుగుతుందో కూడా తనకు తెలియదన్నారు. ఎవరో కావాలని చేస్తున్న సృష్టిహైదరాబాద్లో జరుగుతున్న పరిణామాలు ఎవరో కావాలని చేస్తున్న సృష్టిగా ఆయన పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి సీఎం కావాలని తాను సురేఖ కష్టపడ్డామని, వైయస్సార్ తర్వాత రేవంత్ రెడ్డిని అంతగా తాము నమ్మ మన్నారు. ఏ మంత్రులతో తమకు విభేదాలు లేవని, అందరి మంత్రుల ఇళ్లకువెళ్లిమాట్లాడేసాన్నిహిత్యం తనకు ఉందని కొండా మురళి తెలిపారు.

### మాకు ఎవరితో విబేధాలు లేవు

రేవంత్ రెడ్డికి తమకు మధ్య ఎటువంటి విభేదాలు లేవని, ఎవరైనా సృష్టిస్తే దాంతో మాకు సంబంధం లేదని ఆయన అన్నారు. తాను వరం గల్లో అబ్జర్వర్స్ ప్రోగ్రాంకి వెళు తున్నానని పేర్కొన్న ఆయన జరుగుతున్న పరిణామాలు తెలుసుకొని స్పందిస్తాం అన్నారు. కొండా సురేఖ హైదరాబాద్ లో ఉన్నారని ఈరోజు వరంగల్ తూర్పు లో సమావేశానికి హాజరవుతారని పేర్కొన్నారు. తాజా పరిణామాలపై ఘాటుగా స్పందించిన కొండా సురేఖ కుమార్తె తాను కొండ సుస్మితతో మాట్లాడానని, అక్కడ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టుగా చెప్పారని పేర్కొన్నారు. తనకు ఎమ్మెల్సీ ఇస్తానని హామీ ఇచ్చారు, తప్పకుండా ఇస్తారంటూ కొండా మురళి పేర్కొన్నారు. కాగా కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత తాజా పరిణామాలపై ఘాటుగా స్పందించారు. ఆమె ఒక వీడియో విడుదల చేశారు. కొండా కుటుంబంపై కుట్రలు చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత పేర్కొన్నారు.

### తమ కుటుంబంపై కుట్ర చేస్తున్నారని ఆగ్రహం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో సహా జిల్లా కు చెందిన కడియం శ్రీహరి,బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అందరూ కలిసి మా కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తమ కుటుంబాన్ని వేధిస్తున్నారని, తమపై కుట్రలు చేస్తున్నారని ఆమె అన్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలీదన్న కొండా సుస్మిత ప్రస్తుతం ఇంట్లో తాను ఒక్కదాన్నే ఉన్నానని మా ఇంటి చుట్టూ పోలీసులను మోహరించారని ఆమె తెలిపారు. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉందని అయినా ఎవరికీ భయపడేది లేదని తెలిపారు. కొండా కార్యకర్తలు ఎవరూ భయపడద్దని అందరూ ధైర్యంగా ఉండాలని ఆమె కోరారు.

# మంత్రుల అధికారాలకు కత్తెర!

- ఇకపై ఏ నిర్ణయమూ స్వేచ్ఛగా తీసుకోలేని స్థితికి మంత్రులు

హైదరాబాద్,అక్టోబర్-16 : వివాదాస్పదంగా మారిన మంత్రి కొండా సురేఖ ఓఎస్డీ సుమంత్ ఉదంతాన్ని సాకు గా చూపుతూ మంత్రులందరి అధికారులకు కత్తెర వేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రంగం సిద్ధంచేసినట్టు తెలుస్తున్నది. మంత్రుల పేషీలపై నిఘాను మరింత పెంచాలని నిర్ణయి ంచినట్టు సమాచారం. ఇందుకు సంబంధించిన బాధ్యతలను ఇంటెలిజెన్స్, ఏసీబీ విభాగాలకు అప్పగించినట్టు చర్చ జరుగుతున్నది. పేషీలో ప్రతి అంశాన్ని రికార్డు చేయాలని సదరు అధికా రులను ఆదేశిం చినట్టు తెలిసింది. ప్రతి ఫైల్‌కు సంబంధించిన అంశాన్ని, ప్రతి అధికారి కదలి కలపై నిఘా పెట్టాలని, ప్రతి సందర్భాన్ని సీఎంవోకు రిపోర్ట్ చేయాలని ఆదేశించినట్టు సమా చారం. ముఖ్యం గా టెండర్లు, ఆర్థికాంశాలు, అనుమతులకు సంబంధించిన ఫైళ్లు కచ్చితంగా సీఎంవో దృష్టికి తీసుకొనిరావాలని ఆదేశించినట్టు తెలుస్తున్నది.

### నిఘాపై మంత్రులు గరంగరంపేషీలపై నిఘా అంటే..

పరోక్షంగా మంత్రుల అధికారాలకు, స్వేచ్ఛకు కత్తెర వేయడమేననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తమ పేషీలపై నిఘా పెట్టాలన్న నిర్ణయాన్ని మంత్రులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు తెలిసింది. ఏదో ఒక ఘటన జరిగితే మొత్తం వ్యవస్థకే ఆపాదించడం ఏమిటని ప్రశ్నిస్తున్నట్టు సమాచారం. ఈ సాకుతో తమ అధికారాలను గుప్పిట్లోకి లాక్కోవడం ఏమిటని నిలదీస్తున్నట్టు తెలిసింది. కాంగ్రెస్ పార్టీలోనూ ఇదే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఇక ప్రతి ఫైలుకు సీఎంవో అనుమతి కావాలంటే ఎలా అని ప్రశ్నిస్తున్నట్టు తెలిసింది. మంత్రులుగా ఉంటూ చిన్నచిన్న పనులకు కూడా సీఎం, సీఎంవో అనుమతి కోసం పడిగాపులు కాయాల్నా? అని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నట్టు తెలిసింది. దీనిపై ఓ మంత్రి స్పందిస్తూ 'మా పేషీల సంగతి పక్కనపెట్టి ముందు సీఎంవోలో ఏం జరుగుతున్నదో చూసుకోండి' అని వ్యాఖ్యానిం చినట్టు తెలిసింది. ముందు సీఎంవోను



చక్కదిద్దాలని, సీఎంవో కేంద్రంగానే భారీ ఎత్తున అవినీతి జరుగుతున్నదనే ఆరోపణలను ఆయన గుర్తుచేసినట్టు తెలిసింది. నిఘా నిర్ణయం అమల్లోకి వస్తే ఏ పేషీలోనూ స్వేచ్ఛగా పనిచేసే పరిస్థితి ఉండదని, ప్రతిక్షణం భయంగా బతకాల్సిన పరిస్థితి ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## జువెనైల్ జస్టిస్ బోర్డ్ తాత్కాలిక భవనం ప్రారంభం..



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:** గురువారం రోజున ఉదయం 10:30 గంటలకు రాజన్న సిరిసిల్లలో గౌరవ జువెనైల్ జస్టిస్ బోర్డ్ (బాలల న్యాయమండలి) మొదటి సెషన్ తాత్కాలిక భవనంలో ఘనంగా ప్రారంభమైంది. 18 సంవత్సరాలలోపు నేరారోపణ ఎదుర్కొంటున్న బాలలకు సంబంధించిన న్యాయస్థానం ఇది.రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు మరియు జిల్లా కలెక్టర్ హరిత సూచనలతో, జిల్లా ప్రధాన న్యాయమూర్తి గారి అనుమతితో ఈ బోర్డ్ సెషన్‌ను గౌరవ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కావేటి సృజన ప్రారంభించారు. ఈ సందర్భంగా సృజన బాలలకు సంబంధించిన విషయాలను విచారించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా సంక్షేమ అధికారి మహిళా శిశు దివ్యాంగులు మరియు వయోవృత్తుల సంక్షేమ శాఖ పి. లక్ష్మీరాజం మాట్లాడుతూ, బాలల న్యాయ చట్టం (Juvenile Justice Act) అనుగుణంగా జిల్లాలో బాలల స్నేహపూర్వక వాతావరణాన్ని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం తగు చర్యలు చేపడుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో బోర్డ్ మెంబర్ రమణ, జీపీ కళ్యాణ్ చక్రవర్తి, సిరిసిల్ల బార్ సెక్రెటరీ టి. వెంకట్, వేములవాడ బార్ ప్రెసిడెంట్, సీనియర్ అసిస్టెంట్ సంతోష్, జూనియర్ అసిస్టెంట్ శోభన, ఐసిపిఎస్ డి సి పి ఓ కవిత, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ స్రవంతి, లీగల్ ఆఫీసర్ అంజయ్య, కౌన్సిలర్లు భార్గవి మౌనిక, సోషల్ వర్కర్లు అభిలాష్ రమణ సుష్మ సాయిరాం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ అంజయ్య మరియు సభ్యులు కమ్రుద్దీన్ మరియు ఇతర సిబ్బంది.

## పిల్లల యొక్క పూర్వ ప్రాథమిక విద్యను పరిశీలిన



**బలగంటీవీ -అక్టోబర్ 16:** ఈరోజు పోషణ మాసంలో భాగంగా చంద్రగిరి గ్రామంలోని తేట్టుకుంట అంగన్వాడీని జిల్లా సంక్షేమ అధికారి పీ లక్ష్మీరాజం సందర్శించారు. పిల్లల యొక్క పూర్వ ప్రాథమిక విద్యను పరిశీలించారు. పిల్లలు ఆక్టివిటీ బేస్డ్ ద్వారా ఎలా నేర్చుకుంటున్నారు, ఎంతవరకు నేర్చుకున్నారు అనేది పరిశీలించారు. అలాగే అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు బాలింతలకు అందిస్తున్న పోషక ఆహారం గురించి ఆరా తీశారు. పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాలని, తాజా కూరగాయలు తీసుకోవాలని సీజన్ కి అనుగుణంగా వచ్చేటువంటి పళ్ళని కూరగాయాలని తీసుకోవాలని సూచించారు. పాలు గుడ్లు సంపూర్ణ ఆహారమని వాటిని తప్పకుండా ప్రతిరోజు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రతిరోజు ఒక ఆకుకూర తప్పనిసరిగా ఉండాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్క లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు సమయానుకూలంగా అందించాలని అంగన్వాడీ సిబ్బందిని ఆదేశించారు.




# కంటతడిని రాజకీయము చేస్తున్న కాంగ్రెస్ మంత్రులు

### కంచర్ల రవి గౌడ్ ఆవేదన

**బలగంటీవీ -అక్టోబర్ 16:** దివంగత మాగంటి గోపినాథ్‌ను గుర్తుచేసుకుంటూ కన్నీరు పెట్టుకున్న మాగంటి సునీతమ్మపై కాంగ్రెస్ మంత్రులు చేసిన అనుచి వ్యాఖ్యలను కంచర్లరవిగౌడ్ ఖండించారు.ఈ సందర్భ ంగా బుధవారం తెలంగాణ భవన్‌లో ఏర్పా టు చేసిన మీడియా సమావేశంలో కంచర్ల రవి గౌడ్ మాట్లాడారు."ఒక ఆడబిడ్డ తన భర్తను తలుచుకొని కంటతడి పెడితే, దానిని కూడా రాజకీయం చేయడం సిగ్గుచేటని,. మాగంటి సునీతమ్మకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణను తట్టుకోలేక మంత్రులు అనుచిత వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ సంస్కృతి ఎంత దిగజారిందో చూపిస్తోంది" అన్నారు."మాగంటి గోపినాథ్ ఆశయాల సాధన కోసం ప్రజల మధ్యకు వచ్చిన సునీతమ్మపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం అత్యంత దారుణమని. వెంటనే క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తు న్నాం'అని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్య క్రమంలో పార్టీ నాయకులు మట్టే శ్రీనివాస్, ఎస్.కె. అప్రోచ్, కోడం వెంకటేశం, సిరిమల్లె హరీష్, సంపత్, నరేష్, రాము పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ





**బలగంటీవీ -అక్టోబర్ 16:** కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన సురకంటి మోహన్ రెడ్డి గారి సతీమణి సురకంటి సత్తమ్మ అనారోగ్యంతో ఇటీవల మరణించగా, అలాగే రెక్కల మోహన్ రెడ్డి గారి తల్లి రెక్కల బుధవా ఇటీవల అనారోగ్యంతో మరణించగా, చింతకుంట గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ రవీందర్ గారి తండ్రి వంగ రాజం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు గారు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట మామిడిపల్లి రవి, నాగం భూమయ్య, కిరణ్ రావు, భూమరెడ్డి, బాలు, జలంధర్ ప్రతాపరెడ్డి, దేవేందర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, కల్లెడ శంకర్, మాధవరెడ్డి, కిరణ్ సయ్యన్న, రామాంజనేయులు, ముజీబ్ లింబాద్రి తదితరులు ఉన్నారు.





## పెండింగ్ ఓటర్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల:** పెండింగ్ ఓటర్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.ఓటర్ జాబితా, తదితర అంశాలకు సంబంధించి అన్ని జిల్లాల కలెక్టర్లతో గురువారం రాష్ట్ర సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఎం హరిత హాజరయ్యారు. సీఈఓ మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారుల నియామకం, నూతన ఓటర్లకు ఓటర్ కార్డుల పంపిణీ వంటి పలు అంశాలపై సూచనలు చేశారు. ఓటర్ జాబితా సంబంధించి పెండింగ్ దరఖాస్తులు ఎక్కడైనా ఉంటే కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గ దర్శకాల ప్రకారం ఫారం 6, 7, 8 దరఖాస్తులకు సంబంధించి, నోటీస్ పీరియడ్ జారీ చేసిన 7 రోజుల లోగా పరిష్కరించాలన్నారు. జిల్లాలో ప్రతి పోలింగ్ బూత్ కు బూత్ స్థాయి అధికారి (బీఎల్ఓ) ల నియామకం పూర్తి కావాలని, వారికి ఐడీ కార్డులు జారీ చేయాలని సూచించారు. నూతన ఓటర్లకు ఓటర్ ఐడీ కార్డుల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, వేములవాడ తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, ఎలక్షన్ సెక్షన్ అధికారి రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి,మద్దతు ధర పొందాలి



- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల** రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అన్నారు. గురువారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్, పెద్దబోనాల, సర్దాపూర్ లోని ఏఎంసీలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డితో కలిసి ప్రారంభించారు. అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దళారులకు అడ్డుకట్ట వేసేందుకు, రైతులకు మద్దతు ధర అందించేందుకు ఈసారి ముందుగానే పీఏసీఎస్, ఐకేపీ, డీసీఎంఎస్, మెప్మా ఆధ్వర్యంలో మొత్తం 231 కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని అన్నారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని కేంద్రాలకు తరలించాలని అన్నారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2389, కామన్ రకానికి రూ.2369 నిర్ణయించిదని అన్నారు. రైతులు తమ ధాన్యాన్ని శుభ్రంగా తీసుకువచ్చి, మద్దతు ధర పొందాలని తెలిపారు. జిల్లాలోని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, దళారులకు ధాన్యం విక్రయించవద్దని కోరారు. ఇక్కడ జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్ర ప్రకాశ్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

### ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**బలగంటీవీ-అక్టోబర్ 16:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మా ణాలు వేగవంతం చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారా యణ అన్నారు. గురువారం మానకొండూర్ మం డలం నిజాయితీగూడెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాప్యం జరగకూడదన్నారు. నిర్ణీత గడువులోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకో వాలన్నారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టని వారి ఇళ్ల ను రద్దు చేసిన అర్హులైన ఇతరులకు ఇస్తామని ఆయన స్పష్టం చేశారు.బిల్లుల చెల్లింపుల్లో ఎలాంటి జాప్యానికి తావులేదని, ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు.

**పరామర్శ..**ఇటీవల రోడ్డు ప్రమాదంలో దుర్మ రణం చెందిన నిజాయితీగూడెం గ్రామా నికి చెందిన సామంతుల శ్రీనివాస్ కుటుంబాన్ని గురువారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస్ కరీంనగర్ నుంచి స్వగ్రామం నిజాయతీ గూడానికి బైక్ పై వస్తుండగా, చెంజర్ల వద్ద ఫ్లైవర్ పై ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో ఫ్లైఓవర్ పై నుంచి ఎగిరి కింద పడటంతో



అక్కడికక్కడే మరణించారని తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి చలించిపోయారు. ధైర్యంగా ఉండాలని, అన్ని విధాలుగా తోడు ంటామని ఎమ్మెల్యే వారికి భరోసనిస్తూ ఓదా ర్చారు. ఎమ్మెల్యే వెంట మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కుంబం చిరంజీవి, గ్రామ తాజా మాజీ సర్పంచ్ బోళ్ల మురళీధర్, పార్టీ నాయకులు రామిడి తిరుమల్ రెడ్డి, సాయిరి దేవయ్య, కానిగంటి మల్లికార్జున్, గొల్లెన కొమురయ్య, బుర్ర చంద్రా కర్, కనకం కుమార్, గుజ్జ ప్రభాకర్ తదితరులు ఉన్నారు. ఈరోజు పోషణ మాసంలో భాగంగా చంద్రగిరి గ్రామంలోని తేట్టుకుంట అంగన్వాడీని జిల్లా సంక్షేమ అధికారి పీ లక్ష్మీరాజం సందర్శి ంచారు. పిల్లల యొక్క పూర్వ ప్రాథమిక విద్యను పరిశీలించారు. పిల్లలు ఆక్టివిటీ బేస్డ్ ద్వారా ఎలా నేర్చుకు ంటున్నారు, ఎంతవరకు నేర్చుకున్నారు అనేది పరిశీలించారు. అలాగే అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు బాలింతలకు అందిస్తున్న పోషక ఆహారం గురించి ఆరా తీశారు. పోషక విలు వలు ఉన్న ఆహారం తీసు కోవాలని, తాజా కూర గాయలు తీసుకోవాలని సీజన్ కి అనుగుణంగా వచ్చేటువంటి పళ్ళని కూరగాయాలని తీసుకో వాలని సూచించారు. పాలు గుడ్లు సంపూర్ణ ఆ హారమని వాటిని తప్పకుండా ప్రతిరోజు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రతిరోజు ఒక ఆకుకూర తప్పనిసరిగా ఉండాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్క లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు సమయానుకూలంగా అందించాలని అంగన్వాడీ సిబ్బందిని ఆదేశించారు...

# జనహితమే లక్ష్యంగా కాంగ్రెస్ పాలన

- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

**బలగంటీవీ -అక్టోబర్ 16:** ప్రజాహితమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం ఎల్ఎండీ కాలనీలో ప్రజాభవన్‌లో తిమ్మాపూర్ మండలానికి చెందిన 72 మందికి సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన 19 లక్షల 51వేల రూపాయల విలువ చేసే చెక్కులు ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు అన్యాయం జరిగిందన్నారు. కొత్త రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వకుండా ప్రజలను దగా చేశారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అనతికాలంలోనే కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు,ఉచిత విద్యుత్ అందిస్తున్నదని, ఉచిత బస్సు ప్రయాణం వల్ల సగటు మహిళలకు మేలు జరుగుతోందని,ప్రతిరోజూ పట్టణాలకు వెళ్లి షాపుల్లో పని చేసే మహిళలకు నెలకు కనీసం వెయ్యి రూపాయల మేరకు బస్‌చార్జీల ఖర్చు తప్పుతున్నాయన్నారు. రేషన్ దుకాణాల ద్వారా సన్నబి య్యం పంపిణీ చేయడం ప్రజల నుంచి సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నదని, అందులో భాగంగానే ప్రభుత్వ ఆస్పత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో మం దులను అందుబాటులో ఉంచడమే కాకుండా వాటిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తోం దన్నారు.ప్రైవేటుఆస్పత్రులను వెళ్లకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్సలు చేయించుకోవా లన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్సలు చేయించుకున్న నిరుపేదలకు ప్రభుత్వ పరంగా









కొంత మేరకు ఆదుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) ద్వారా సాయం అందజేస్తున్నామన్నారు. నిమ్స్ ఆస్పత్రుల్లో లక్షల్లో ఖర్చయ్యే వైద్య చికిత్సల కోసం ఎల్వోసీ ఇప్పిస్తున్నామన్నారు. దీని వల్ల పేదలకు పెద్ద మొత్తంలో ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని ఆయన తెలిపారు. సీఎంఆర్ఎఫ్ కింద తిమ్మాపూర్ మండలానికి ఇప్పటి వరకు 20 విడుతలుగా 1364 మందికి 3,50,32,900 రూపాయలు మంజూరు కాగా, వాటిని చెక్కుల రూపంలో లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణగౌడ్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమ ణారెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, పోలు రాము, రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, గొట్టెముక్కుల సంపత్ రెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, చింతల తిరుపతిరెడ్డి, డాక్టర్ లక్ష్మణ్, నోముల అనిల్ గౌడ్, గోదారి తిరుపతి, జేజేల సంపత్, పోతుగంటి శ్రీనివాస్, మేడి అంజయ్య, బానుక సంపత్, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో నల్లగొండ స్టేషన్ ఫైర్ ఆఫీసర్



**నీలగిరి, అక్టోబర్ 16:** నల్లగొండ అగ్నిమాపక స్టేషన్ ఫైర్ అధికారి సత్యనారాయణరెడ్డిని గురు వారం ఏబీసీ అధికారులు పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ తెలిసిన వివరాల ప్రకారం.. నల్లగొండ పట్టణంలో దీపావళి పండుగ సందర్భంగా పటాకులు దుకాణం తాతాలిక లైసెన్స్ కోసం అగ్ని మాపక అధికారిని ఓ వ్యాపారి సంప్రదించా డు.దీనికి సదరు అధికారి రూ.10వేలు లంచం డిమాండ్ చేశాడు. ఈ మేరకు గురువారం అగ్నిమాపక కార్యాలయం పక్కనే ఉన్న ఎన్జీ కళాశాల గ్రౌండ్‌లో బాధితుడి నుంచి సదరు అధికారి రూ.8,000 లంచం తీసుకుంటుండగా నల్లగొండ రేంజ్ యూనిట్ ఏసీబీ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. సత్యనారాయణరెడ్డిని నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరుపర్చనున్నట్టు డీఎస్పీ తెలిపారు.

# సమస్యల ఊబిలో మెడికల్ కాలేజీలు

**ఎఫ్ఏఐఎంఏ అధ్యయనంలో వెల్లడి**



**హైదరాబాద్అక్టోబర్-16**

దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో వసతులు సరిగా లేవని అధ్యయనంలో తేలింది. ప్రతిష్ఠాత్మక ఎయిమ్స్, పీజీఐ, జిప్మర్‌లో సైతం ఇవే పరిస్థితులు నెలకొన్నట్టు వెల్లడైంది. 28 రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతాల్లోని మెడికల్ కాలేజీల్లో మౌలిక వసతులు, సిబ్బంది కొరత ఉన్నట్టు బహిర్గతమైంది. మెడికల్ కాలేజీల్లో పరిస్థితులపై అధ్యయన వివరాలను 'ది ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్' (ఎఫ్ఏఐఎంఏ) గురువారం వెల్లడించింది.మెడికల్ కాలేజీల్లో బోధనా పద్ధతులు సరిగా లేవని తెలిపింది. 54.3 శాతం మంది మాత్రమే తరగతి గదులు సవ్యంగా నడుస్తున్నట్టు వెల్లడించారు. 44.1 శాతం మంది ల్యాబ్‌లు పనిచేస్తున్నాయని తెలిపారు. 73.9 శాతం మంది పని ఒత్తిడి అధికంగా ఉన్నదని చెప్పారు. 55.2 శాతం మంది సిబ్బంది కొరత ఉన్నదని వెల్లడించారు. 40.8 శాతం మంది వర్క్ ఎన్విరాన్‌మెంట్ సరిగా లేదని అభిప్రాయపడ్డారు. ప్రైవేటు కాలేజీల్లో తరగతులు రెగ్యులర్‌గా జరుగుతున్నాయని పలువురు తెలిపారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ అధ్యయనంలో 90.4శాతం ప్రభుత్వ, 7.8శాతం పలు కాలేజీలు పాల్గొన్నాయి.

# షేక్‌పేట్ లో హరీశ్‌రావు ముమ్మర ప్రచారం

**షేక్‌పేట్, అక్టోబర్16:** రాష్ట్రంలో సీఎంగా కేసీఆర్ ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీతగోపీనాథ్‌ను గెలిపించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు కోరారు. బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట్ డివిజన్‌లో మైనార్టీ నాయకులను మాజీ మంత్రులు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్ రెడ్డిలు కలిసి బీఆర్ఎస్‌ను గెలి పించాలని కోరారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపును ఎవరూఅడ్డు కోలేరని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సయ్యద్ అక్బర్ హుస్సేన్, వక్ఫ్ బోర్డు మాజీ సభ్యులు వహీద్, పార్టీ కార్యదర్శి మహ్మద్ షకీల్ పాల్గొన్నారు.

# ఈనెల 18న రాష్ట్ర బంధును జయప్రదం చేయండి



**పరమాల మల్లేశం యాదవ్**



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:** బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ ఆర్. కృష్ణయ్య పిలుపు మేరకు, రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పరమాల మల్లేశం యాదవ్ గారి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు మేకల పరిసరాములు సూచన మేరకు జరిగిన ఈ సమావేశంలో, మండల అధ్యక్షులు పరమాల మల్లేశం యాదవ్ మాట్లాడుతూ.. వీర్నపల్లి మండల వ్యాప్తంగా ఈనెల 18న నిర్వహించ తలపెట్టిన 'బందు ఫర్ జస్టిస్'ను విజయవంతంగా పాటించాలని ప్రజలను కోరారు.తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో నెంబర్ 9 ద్వారా చట్టం చేసిందని, అయితే ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదలైన తర్వాత తెలంగాణ హైకోర్టు స్టే ఇవ్వడం బీసీలకు తీవ్ర నిరాశ కలిగించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిణామం బీసీలపై జరిగిన అన్యాయాన్ని స్పష్టం చేస్తుందని, బీసీల ఐక్యత బలాన్ని చూపించాల్సిన అవసరం ఎంతో ఉందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం వీర్నపల్లి మండల అధ్యక్షులు పరమాల మల్లేశం యాదవ్ అన్నారు. బీసీ రిజర్వేషన్ల రక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న 'బందు ఫర్ జస్టిస్' కార్యక్రమానికి వీర్నపల్లి మండల వ్యాప్తంగా ప్రజలు శాంతియుతంగా సహకరించి, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఇది కేవలం బీసీల ఉద్యమం కాదని, సామాజిక న్యాయం కోరే ప్రతి ఒక్కరి ఉద్యమమని ఆయన స్పష్టం చేశారు.ఈ బందుకు సంఘీభావం తెలపాలని అన్ని బీసీ సంఘాలు, ఉద్యోగ సంఘాలు, విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు, అలాగే అన్ని రాజకీయ పార్టీల బీసీ నాయకులు ఏకతాటిపైకి వచ్చి, ప్రతి ఒక్క షాపులను మూసివేయించి బందును విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో బీసీ నాయకులు పని నరసింగం (ఉపాధ్యక్షులు), సీర్ల శ్రీనివాస్ (కార్యదర్శి), ఆకుల మహేందర్ గౌడ్ (సలహాదారుడు), దేశరాజ్ సత్తయ్య, కళాకారుల మండల అధ్యక్షులు నేరెళ్ల ముత్యం గౌడ్, దేశరాజ్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రేపు జరిగే రాష్ట్ర బంధు ను జయప్రదం చేయండి

- బీసీ రిజర్వేషన్లు సాధించుకొని తీరుతాం
- అన్ని సంస్థలు రాష్ట్ర బంద్ కు సహకరించాలి
- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టే కు వ్యతిరేకంగా శనివారం రాష్ట్ర బంద్ నిర్వహిస్తున్నట్టు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు. గురు వారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్లో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘాలతో అఖిలపక్ష సమావేశం పర్శ హన్మాండ్లు ఆధ్వర్యంలో నిర్వహించగా, శనివారం జరిగే 18న రాష్ట్ర బంద్ అన్ని సంఘాలు మద్దతు తెలిపాయి.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 18న జరిగే రాష్ట్ర బంద్ కురాష్ట్ర వ్యాప్తం గా బిజెపి, బి ఆర్ యస్, టీ జె యస్,సిపిఐ, సిపిఎం, సిపిఐ, ఎంఎల్ న్యూడెమోక్రసీ, ఎంఆర్పిఎస్ సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయాని అన్నారు. శనివారం బంద్ కు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంతోపాటు జిల్లా వ్యాప్తంగా అన్ని మండ లాలలో ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలు , కళాశాలలు, మిగతా విద్యాసంస్థలు, ఆర్టీసీ, హొటల్స్ అన్ని వ్యాపార సంస్థలు మూసివేసి బందుకు సహకరించాలని అన్నారు. అగ్రవర్ణాలకు మేము వ్యతిరేకం కాదని ఒకరిద్దరూ అగ్రవర్ణ వ్యక్తులు చేయడం వలన బీసీల నోటికాడి ముద్దను ఎత్తుకుపోయే ప్రమాదం ఏర్పడిందని, అటువంటి వ్యక్తుల వలన సమాజంలో కులాల మధ్య విద్వేషాలు ఏర్పడతాయన్నారు.హైకోర్టు సుప్రీంకోర్టులో వేసిన కేసులను వెంటనే ఆ వ్యక్తులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు సాధించుకునే వరకు జేఏసీగా ఏర్పడి పోరాటం చేయాలని ఉద్యమ బాట పట్టాలని ఈ సమావేశంలో తీర్మానించారు, ఈ సమావేశంలో జేఏసీ ప్రతినిధులు కత్తెర దేవదాస్ బొజ్జ కనకయ్య, బొప్ప దేవయ్య, చొక్కాల రామ్, బిక్షపతి, మల్లేశం, అంజయ్య లతో పాటు నాయకులు తడుక కమలాకర్, కందుకూరి రామాగౌడ్ ,బండారి బాల్ రెడ్డి ,బోయిన శ్రీనివాస్, తోట్ల మల్లేశం యాదవ్ ,కంచర్ల రాజు, చొక్కి కైలాసం, ఇల్లంతకుంట తిరుపతి, కుసుమ ప్రభాకర్ ,బూర ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కొట్లాడి బీసీ కోటా సాధించుకోవాలి:

**రిజర్వేషన్లపై కాంగ్రెస్ పూటకో మాట**

**బీసీ నేతలు, పార్టీలు ఏకం కావాలి**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**కేటీఆర్‌ను కలిసిన బీసీ సంఘాల నేతలు**

**హైదరాబాద్, అక్టోబర్ :** బీసీలకు 42 శాతం కో టాపై కాంగ్రెస్ డ్రామాలాడుతున్నదని, ఐదు రకాలుగా మాట్లాడుతూ.. రోజుకో తీరుగా వ్యవహరిస్తూ తప్పు లపై తప్పులు చేస్తూ తప్పించుకుంటున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. సీఎం రేవంత్‌రెడ్డికి బీసీ రిజర్వేషన్లపై ఎంతమాత్రం చిత్తశుద్ధి లేదని ధ్వజమెత్తారు. కామారెడ్డి డిక్లరేషన్ నుంచి అసెంబ్లీలో బిల్లులు పెట్టేదాకా తప్పుడు మార్గంలో వెళ్తూ బీసీ సమాజాన్ని తప్పుదోవపట్టిస్తున్నారని విమర్శించారు. రేవంత్ అధికారంలో ఉన్నన్ని రోజులు బీసీలకు రిజర్వేషన్ కోటా దక్కదని, బడ్జెట్‌లో నిధులు రావని, కాంట్రాక్టుల్లో న్యాయమైన వాటా దక్కదని తేల్చిచెప్పారు.ఈ నెల 18న తలపెట్టనున్న బీసీ జేఏసీ బంద్‌కు మద్దతివ్వాలని చైర్మన్ ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో బీసీ సంఘాల ప్రతినిధులు కేటీఆర్‌ను బుధవారం తెలంగాణ భవన్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ బీసీలు, ఇతర బలహీనవర్గాల మేలు కోసం పరితపించిన నాయకుడు, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఉండాలని కోరిన దేశంలోనే ఏకైక నేత కేసీఆర్ అని చెప్పారు. రిజర్వేషన్లు పెంచాలని రెండుసార్లు అసెంబ్లీలో తీర్మానం చేసి పంపారని, ప్రధాని మోదీని కలిసి విజ్ఞప్తిచేశారని గుర్తుచేశారు. ఏనాడూ ఆయన రాజకీయ లబ్ధికోసం పాకులాడలేదని స్పష్టంచేశారు. కానీ రేవంత్ సర్కారు మాత్రం బలహీనవర్గాల ఓట్ల కోసం రిజర్వేషన్ల పేరిట నాటకాలాడుతున్నదని మండిపడ్డారు. చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తూ మోసం చేస్తున్నదని తూర్పారబట్టారు.

# భారత ఆర్థిక వ్యవస్థకు మా చమురు చాలా ముఖ్యం..

- ట్రంప్ వ్యాఖ్యలపై రష్యా రెస్పాన్స్

**న్యూఢిల్లీ, అక్టోబర్-16 :** భారతదేశం ఇంకా ఎంతోకాలం రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోబోదని, ఈ విష యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ తనకు హామీ ఇచ్చారని తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై రష్యా స్పందిం చింది. భారత ఆర్థిక వ్యవస్థకు రష్యా చమురు ఎంతో ముఖ్యమని రష్యా విదేశాంగ శాఖ వ్యాఖ్యానించింది. రష్యా డిస్కౌంట్‌పై భారత్‌కు చమురు ఎగుమతి చేస్తున్నదని, దాంతో ఆ దేశానికి ఆర్థికంగా ఎంతో ప్రయోజనం చేకూరుతున్నదని అన్నారు. కాగా రష్యా చమురు దిగుమతి చేసు కుంటుందన్న కారణంగా ట్రంప్ భారత్‌పై భారీగా సుంకాలు విధించారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంతో ఉక్రెయిన్‌తో యుద్ధా నికి రష్యా సాయపడినట్లు అవుతుందని, కాబట్టి రష్యా చమురును కొను గోలు చేయడం మానుకోవాలని అమెరికా హెచ్చరిస్తూ వచ్చింది. అయితే అమెరికా హెచ్చరికలను భారత్ పట్టించుకోకపోవడంతో అదనపు సుం కాలు వేసింది. తాజాగా రష్యా నుంచి చమురు కొనుగోలు నిలిపేస్తానని మోదీ హామీ ఇచ్చినట్లు ట్రంప్ చెప్పడం చర్చనీయాంశమైంది.

# భక్తులకు రాజన్న దర్శనం నిరంతరంగా కొనసాగాలి

- ప్రచార రథంపై దేవుడి దర్శనం ఎలా కల్పిస్తారు
- రాజన్న ఆలయం పురాతన ఆలయం... రాతి కట్టడాలే నిర్మించాలి...
- 5 వేలకు పైగా చిరు వ్యాపారస్తులున్నారు వారి జీవనోపాధి ఎట్లా..?
- ఆలయ ఉద్యోగులకు జీతభత్యాలు ఎలా చెల్లిస్తారు..
- ముందుగా భక్తులకు కావలసిన సౌకర్యాలు కల్పించడం పై దృష్టి సారించండి



**బలగంటీవీ -అక్టోబర్ 16:** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం నిరంతరంగా కొనసాగాలని, వచ్చే సమ్మక్క సారక్క, మహాశివరాత్రి జాతర వరకు ఆలయాన్ని మూసి వేయకుండా భక్తులకు దర్శనం కల్పించి వారి మనోభావాలను కాపా డాలని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు గారు అన్నారు. గురువారం వేములవాడలోని ఆయన నివాసంలో మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ తో కలిసి ప్రెస్ మీట్ లో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజన్న భక్తులకు దర్శనం నిరంతరంగా కొనసాగించాలని, రాజన్న ఆలయాన్ని మూసివేస్తున్నామని ప్రకటనలు ఇస్తూ భక్తులను గందరగోళానికి గురవుతున్నారు అన్నారు. ఎల్ ఈ డి స్క్రీన్ లో రాజన్న దర్శనాన్ని కల్పిస్తామని, ప్రచార రథంపై దేవుడిని చూపిస్తామని చెబుతున్నారు.. ప్రచార రథం చుట్టూ భక్తులు తిరగాలా.. అర్థం కావడంలేదని భక్తులకైనా స్పష్టత ఇవ్వాలని అన్నారు. రాజన్న ఆలయాన్ని నమ్ముకుని 5వేలకు పైగా చిరు వ్యాపారస్తులు ఉన్నారని, వారి జీవనోపాధి ఏంటని ఆ ఒక్కసారైనా ఆలోచించారా... ఒక్కొక్క దుకాణ యజమాని అప్పులు చేసి మరి షాపులకు అద్దెలు కడుతూ జీవనం సాగిస్తున్నారు. రాజన్న ఆలయం బందుతో వారి పై తీవ్ర ఆర్థిక భారం పడుతుందన్నారు. రాజన్న ఆలయంలో సిమెంటు కాంక్రీట్ కట్టడాలు ఏంటని, రాతి కట్టడాలు మాత్రమే నిర్మించాలన్నారు. అలాగే ఆనాడు సీఎం కేసీఆర్ గారు యాదాద్రిని నల్లరాతి కట్టడాలతో ఎంతో అద్భుతంగా నిర్మించారని, రాజన్న ఆలయం 24 గుంటల్లో ఉంటే ఆనాడు భూసేకరణ చేసి 33ఎకరాలతో ఆలయాన్ని విస్తరణ చేసి, భూసేకరణలో భాగంగా ఒక్కొక్కరికి సుమారు ఎకరానికి 93 లక్షల చొప్పున భూ పరిహారం కూడా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగిందన్నారు. ఆలయ అభివృద్ధికి ఎంత ఖర్చవుతుందో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు స్పష్టత ఎందుకు ఇవ్వడంలేదని వారు ప్రశ్నించారు. మీరు అభివృద్ధి చేయాలంటే ముందుగా భక్తులకు కావాల్సిన క్యూ కాంప్లెక్స్ కట్టండి.. అలాగే అన్నదాన సత్రాలు కట్టండి... రాజన్న గర్భాలయంలో మండపాలని చెబుతూ.. 60 నుంచి 70 పిల్లర్లు తీస్తామని చెబుతూ.. ఆలయాన్ని మూసివేస్తామంటే ఎవరు ఊరు కోరు.. రాజన్నలయం చెరువు కట్టపై నిర్మించి ఉంది. మీరు పెద్ద పెద్ద మెషిన్లతో పిల్లర్ల కోసం గుంతలు తీస్తే ఆలయానికి పగుళ్లు వస్తే బాధ్యత మీరు వహిస్తారా చెప్పండి అని ప్రశ్నించారు. రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తే ఇప్పటివరకు పూర్తి చేస్తారు.. కాలపరి మితి ఎంత... ఎన్ని డబ్బులు వెచ్చిస్తున్నారో పూర్తిగా ఒక డిపిఆర్ ను విడుదల చేసి భక్తులకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జాతరలను దృష్టిలో పెట్టుకొని రాజన్న భక్తులకు దర్శనం కల్పించి... మూడు నెలల తర్వాతనే మీరు అభివృద్ధి. చేయాలన్నారు.

# 'పెద్ది' ఆన్ టైం.. గ్యారెంటీ ఇచ్చారుగా



మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా జాన్వీ కపూర్ హీరోయిన్ గా దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్ లో తెరకెక్కిస్తున్న అవైటెడ్ చిత్రమే "పెద్ది" కోసం అందరికీ తెలిసిందే. మెగా అభిమానులు ఆసక్తిగా మంచి అంచనాలు ఈ సినిమా పట్ల పెట్టుకోగా ఈ సినిమా షూటింగ్ ని మేకర్స్ శరవేగంగా జరుపుతున్నారు. అయితే ఈ చిత్రం రిలీజ్ ని మేకర్స్ వచ్చే ఏడాది మార్చ్ 27న రామ్ చరణ్ పుట్టినరోజుకు ప్లాన్ చేసిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే ఈ చిత్రం రిలీజ్ విషయంలో ఎలాంటి మార్పు ఉండదని మైత్రి మూవీ మేకర్స్ కన్ఫర్మ్ చేసేసారు. ఈ చిత్రం ఆన్ టైం ఉంటుంది అని కన్ఫర్మ్ చేసేసారు. సో పెద్ది రిలీజ్ విషయంలో అభిమానులకి ఎలాంటి డౌట్ అక్కర్లేదు అని చెప్పవచ్చు. ఇక ఈ చిత్రానికి ఏ ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా మైత్రితో పాటు వృద్ధి సినిమాస్ నిర్మాణం వహిస్తున్నారు.




# మంచు లక్ష్మి క్రైమ్ థ్రిల్లర్ 'దక్ష' ఓటిటి రిలీజ్ డేట్ లాక్!

మంచు లక్ష్మి రీసెంట్ గా నటించిన చిత్రాల్లో ఒకటే "దక్ష". మంచు లక్ష్మి సహా చిత్ర శుక్ల కూడా ప్రధాన పాత్రలో ఈ సినిమాలో నటించగా మంచు మోహన్ బాబు ఇంకా సముద్రఖని లాంటి వెర్సటైల్ నటులు నటించిన ఈ క్రైమ్ థ్రిల్లర్ ఇటీవల థియేటర్స్ లో రిలీజ్ అయ్యింది. అయితే ఈ సినిమా అంతగా ఆకట్టుకోలేదు కానీ ఇపుడు ఓటిటి రిలీజ్ డేట్ ఫిక్స్ అయ్యింది.మరి ఈ సినిమా ఓటిటి హక్కులు అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకోగా అందులో ఈ అక్టోబర్ 17 నుంచి అందుబాటులోకి వస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. దీనితో దక్ష చిత్రాన్ని అప్పుడు మిస్ అయ్యి చూడాలి అనుకునేవారు ఓటిటిలో ఆరోజు వరకు ఆగాలి. ఇక ఈ చిత్రానికి మంచు వారి చాలా సినిమాలకే సంగీతం అందించిన అచ్చు సంగీతం అందించగా మంచు మోహన్ బాబు, మంచు లక్ష్మి నిర్మాణం వహించారు.

# దీపావళికి కూడా పెద్ది ఎదురుచూపులు తప్పవా..?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న లేటెస్ట్ 'మూవీ పెద్ది' కోసం ప్రేక్షకులు ఏ రేంజ్‌లో వెయిట్ చేస్తున్నారో అందరికీ తెలిసిందే. ఈ సినిమాను దర్శకుడు బుచ్చిబాబు సానా డైరెక్ట్ చేస్తుండటంతో ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు.ఇక ఈ సినిమా నుంచి దీపావళి పండుగకు ఓ సర్‌ప్రైజ్ వస్తుందని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

అయితే, ఈ సర్‌ప్రైజ్‌ను మేకర్స్ వాయిదా వేసినట్లు తెలుస్తోంది. ఈ సినిమాలోని ఓ సూపర్ పాటను దీపావళి కానుకగా రిలీజ్ చేయాలని మేకర్స్ భావించారు.

కానీ, ఇంకా ఫైనల్ ఔట్‌పుట్ రాకపోవడంతో ఈ పాట రిలీజ్‌ను వాయిదా వేశారట.ఇక ఈ సినిమాలో అందాల భామ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా కన్నడ నటుడు శివ రాజ్‌కుమార్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ ప్రొడ్యూస్ చేస్తున్నారు.

# గ్లోబల్ రికార్డు బ్రేక్ చేసిన 'ఓజి' పవన్ ఫ్యాన్స్!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్ గా దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన అవైటెడ్ చిత్రమే "ఓజి". ఈ సినిమాకి కావాల్సిన హైప్ ని మేకర్స్ బాగానే అందుకున్నారు. అయితే ఈ పర్టిక్యులర్ చిత్రం కోసం మేకర్స్ చేసిన వినూత్న ప్రయత్నాలు కూడా చాలానే ఉన్నాయి.అలా వన్స్ మోర్.ఐఓ అనే సరికొత్త ప్లాట్ ఫామ్ ని ఈ సినిమాతో కొలాబరేషన్ అయ్యి రిజిస్ట్రేషన్ ఓపెన్ చేస్తే కేవలం 48 గం టల్లోనే ఏకంగా 1 మిలియన్ కి పైగా యూజర్స్ 60 దేశాల నుంచి రిజి స్టర్ అయ్యారట. దీనితో ఒక ఇండిపెండెంట్ ప్లాట్ ఫామ్ కి ఈ రేంజ్ లో రెస్పాన్స్ రావడం అనేది గ్లోబల్ రికార్డు అని ఇపుడు తెలుస్తుం ది.అలాగే ఇది చాట్ జిపిటి ఇంకా టిక్ టాక్ సహా ఇంస్టాగ్రామ్ లాంటి పాపులర్ ప్లాట్ ఫామ్స్ కి వచ్చిన కంటే ఎక్కువే అట. ఇలా మొత్తానికి మాత్రం ఓజి పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ చూపించిన రెస్పాన్స్ కి గ్లోబల్ రికార్డు వచ్చి పడింది అని చెప్పాలి. మరి ఇటీవల ఓజి సినిమాపై పలు కామిక్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయిగా అవి ఈ ప్లాట్ ఫామ్ నుంచి వచ్చినవే. మొత్తానికి సుజీత్ అండ్ టీం అనుకున్న విజన్ గట్టిగానే వర్కౌట్ అయ్యిందని చెప్పవచ్చు.

# సాయి తేజ్ ఉగ్రరూపం..

## నెక్స్ట్ లెవెల్ విజువల్స్, టేకింగ్!

మెగా సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ హీరోగా యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు రోహిత్ కేపి తెరకెక్కిస్తున్న అవైటెడ్ భారీ చిత్రమే "సంబరాల ఏటి గట్టు". అనౌన్సమెంట్ నుంచే సాలిడ్ హైప్ సొంతం చేసుకున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ నేడు సాయి తేజ్ పుట్టినరోజు కానుకగా విడుదల చేసిన సాలిడ్ గ్లింప్స్ ఇప్పుడు అదిరే లెవెల్లో ఉందని చెప్పాలి.మరి ఈ సినిమా గ్లింప్స్ లో మాత్రం సాయి తేజ్ తన ఉగ్రరూపం చూపించాడని చెప్పాలి. బీస్ట్ మోడ్ లో దర్శకుడు అతన్ని ప్రెజెంట్ చేస్తే తనపై చూపించిన ప్రతీ షాట్ తాలూకా టేకింగ్ మాత్రం నెక్స్ట్ లెవెల్లో ఉందని చెప్పి తీరాలి. అంతే కాకుండా సినిమాకి పెట్టిన ఖర్చు కూడా భారీ విజువల్స్ తో సాలిడ్ గా కనిపిస్తుంది.దీనితో ఈ గ్లింప్స్ తో మాత్రం అంచనాలు మరింత ఎక్కువ అవ్వడమే కాకుండా సాయి తేజ్ నుంచి ఓ నెక్స్ట్ లెవెల్ ట్రీట్ ఇది అని చెప్పవచ్చు. ఇక ఈ చిత్రానికి అజనీష్ లోకనాథ్ సంగీతం అందించగా తన స్కోర్ కూడా ఇందులో అదిరింది. అలాగే ప్రైమ్ షో ఎంటర్టైన్మెంట్ వారు నిర్మాణ విలువలు కూడా ఈ సినిమాలో గట్టిగానే కనిపిస్తున్నాయి.



# 'ది రాజా సాబ్'.. లవ్ హీట్ పెంచుతున్న థమన్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ ఇంకా రిద్ధి కుమార్ లు హీరోయిన్స్ గా దర్శకుడు మారుతీ తెరకెక్కిస్తున్న అవైటెడ్ సాలిడ్ ఎంటర్టైనర్ చిత్రమే "ది రాజా సాబ్". మరి ఈ సినిమా నుంచి డార్లింగ్ హీరో ప్రభాస్ పుట్టినరోజు కానుకగా సాలిడ్ ట్రీట్ లు రానున్న సంగతి తెలిసిందే. వాటిలో సినిమా ఫస్ట్ సింగిల్ కూడా ఒకటి. అయితే దీనిపై సంగీత దర్శకుడు థమన్ మాత్రం లవ్ హీట్ ని ఫ్యాన్స్ లో పెంచుతున్నాడు.అక్టోబర్ 23 మ్యూజికల్ ట్రీట్ పెరుగుతుంది అంటూ గ్రాఫ్ చూపిస్తూ ఫ్యాన్స్ ని మరింత ఎగ్జైట్ చేస్తున్నాడు. దీనితో ఫ్యాన్స్ థమన్ ఇచ్చిన ఆ ఫస్ట్ సింగిల్ కోసం మరింత ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక ఈ చిత్రంలో సంజయ్ దత్ పవర్ఫుల్ రోల్ చేస్తుండగా ప్రభాస్ కూడా డ్యూయల్ షేడ్స్ లో మెస్మరైజ్ చేయనున్నాడు. ఇక దీనితో పాటుగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వారు నిర్మాణం వహిస్తున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జనవరి 9న పాన్ ఇండియా లెవెల్లో రిలీజ్ కి రాబోతుంది.

# జోహార్ కప్ హాకీ టోర్నీ.. చేతులు కలిపిన భారత్-పాక్ ప్లేయర్లు..!

గత కొంతకాలంగా భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగిన విషయం తెలిసిందే. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పరిస్థితులు మరింత దిగజారిన విషయం తెలిసిందే. ఈ ప్రభావం భారత్-పాకిస్తాన్ జట్ల మధ్య క్రికెట్ మ్యాచులపై కనిపించింది. మ్యాచ్ ఇరుదేశాల ఆటగాళ్లు కరచాలనం చేయని విషయం తెలిసిందే. ఈ అంశంలో వివాదం చెలరేగిన విషయం తెలిసిందే. తాజాగా భారత్-పాకిస్తాన్ మధ్య సుల్తాన్ ఆఫ్ జోహార్ కప్ హాకీ టోర్నీలో ఆసక్తికర ఘటన చోటు చేసుకున్నది. మంగళవారం జూనియర్ హాకీ మ్యాచ్‌కు ముందు రెండు దేశాల జాతీయ గీతాలు ఆలపించారు. ఆ తర్వాత ఇరుదేశాల ఆటగాళ్లు హై-ఫైవ్ చేశారు. మ్యాచ్ 3-3తో డ్రాగా ముగిసింది. ఆ తర్వాత, రెండు జట్ల ఆటగాళ్లు కరచాలనం చేస్తున్నట్లు కనిపించింది.కొన్ని వారాల కిందట జరిగిన ఆసియా కప్ క్రికెట్ టోర్నమెంట్‌లో రెండు దేశాల ఆటగాళ్ల మధ్య అలాంటి దృశ్యం కనిపించని విషయం తెలిసిందే. ఆసియా కప్ క్రికెట్‌లో భారత జట్టుకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఆ సమయంలో భారత జట్టు పాకిస్తాన్‌తో కరచాలనం చేయడానికి నిరాకరించింది. ఆపరేషన్ సిందూర్, పహల్గామ్ ఉగ్రవాద దాడి బాధితుల కుటుంబాలకు గౌరవం ఈ నిర్ణయం తీసుకున్నట్లు బీసీసీఐ పేర్కొంది. ఫైనల్‌లో భారతదేశం పాకిస్తాన్‌ను ఓడించి ట్రోఫీని గెలుచుకుంది. ఆ సమయంలో పాక్ హోంమంత్రిగా ఉన్న ఏసీసీ చైర్మన్ మోహ్సిన్ నఖ్వీ నుంచి సైతం ట్రోఫీని తీసుకునేందుకు నిరాకరించింది.ఉగ్రదాడి



నేపథ్యంలో పాక్‌తో మ్యాచులు ఆడకూడదని సైతం డిమాండ్లు వచ్చిన విషయం తెలిసిందే. ఆసియా కప్ తర్వాత, సూర్యకుమార్ యాదవ్‌ను పాకిస్తాన్ జట్టుతో కరచాలనం చేయకూడదనే విధానం భవిష్యత్తులో కొనసాగుతుందా? అని ప్రశ్నించగా.. బ్యాలెన్స్‌గా సమాధానం ఇచ్చాడు. రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందో తనకు తెలియదని.. తాము ఇంటర్నేషనల్ టోర్నీలో మాత్రమే పాక్‌తో ఆడుతామని.. మళ్లీ ఆ అవకాశం ఎప్పుడు వస్తుందో చూద్దామని.. ప్రస్తుతం ఆ క్షణాలను ఆస్వాదించాలనుకుంటున్నామని స్పష్టం చేశారు.

ఇదిలా ఉండగా.. ప్రస్తుతం టీం ఇండియా క్రీడా స్ఫూర్తికి, జాతీయ గౌరవానికి మధ్య సమతుల్యతను కొనసాగించాలని కోరుకుంటున్నట్లు స్పష్టం చేసింది.సుల్తాన్ ఆఫ్ జోహొూర్ కప్ హాకీ టోర్నమెంట్‌లో భిన్నమైన వాతావరణం ఉంది. మ్యాచ్‌కు ముందు, పాకిస్తాన్ హాకీ సమాఖ్య (%్రానఖీ%) తన ఆటగాళ్లను భారత ఆటగాళ్లతో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితిని, ఘర్షణల జోలికి వెళ్లకూడదని.. కేవలం ఆటపై మాత్రమే దృష్టి పెట్టాలని ఆదేశించింది. ఓ సీనియర్ అధికారి మాట్లాడుతూ భారత ఆటగాళ్లు కరచాలనం చేయకపోతే, దాన్ని విస్మరించి ముందుకు సాగాలని ఆటగాళ్లు మానసికంగా సిద్ధంగా ఉన్నారన్నారు. ఎలాంటి భావోద్వేగ ప్రతిచర్యలు, సంజ్ఞలను చేయొద్దని సూచించామన్నారు. అయితే, మైదానంలో దీనికి విరుద్ధంగా సీన్ కనిపించిందన్నారు. ఇరుదేశాల ఆటగాళ్లు మ్యాచ్‌కు ముందు, తరువాత పరస్పర గౌరవాన్ని ఇచ్చి పుచ్చుకున్నారు. భారత్-పాకిస్తాన్ మధ్య జరిగిన ఈ హాకీ మ్యాచ్ 3-3తో ఉత్కంఠభరితంగా డ్రా కావడమే కాకుండా.. క్రీడా స్ఫూర్తికి ఉదాహరణగా నిలిచిందని పలువురు పేర్కొంటున్నారు.